ఔషధ మొక్కల పెంపకానికి ప్రాధాన్యతనివ్వాలి

మానవహారం నిర్మించిన విద్యార్థులు

ఇబ్రహీంపట్నంరూరల్, జూలై 9 : ఔషధ మొక్కల పెంపకంతో పరిపూర్ణమైన ఆరోగ్యం మెరుగుపడుతుందని దండుమైలారం ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోవర్ధన్ అన్నారు. స్కూల్ఎర్త్క్లబ్ యంగ్ ఎర్త్ లీడర్ ప్రోగ్రాంలో భాగంగా సీజీఆర్ పర్యావరణ సంస్థ ఆధ్వర్యంలో దండుమైలారం ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులతో ఔషధ మొక్కలు నాటించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రోగ్రాం ఆఫీసర్ విశ్వేశ్వరరావు మాట్లాడుతూ ఔషధ మొక్కలు పెంచటం ద్వారా పరిపూర్ణ ఆరోగ్యంగా ఉండటంతో పాటు జ్ఞాపకశక్తి పెరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి ఆవరణలో ఔషధ మొక్కలు నాటి సంరక్షించాలని సూచించారు. కార్యక్రమంలో ఎర్త్క్లబ్మెంబర్ వెంకటరమణ, విద్యార్థులు, సీజీఆర్ కోఆర్డీనేటర్ నాగేశ్, శార్వాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్

చేవెళ్ల రూరల్, 9 జూలై : సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి చర్యలు తీసుకోవాలని శంకర్పల్లి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం శంకర్పల్లి మున్సిపల్ కార్యాలయంలో అధికారులు, సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. సీజనల్ వ్యాధులపై గ్రామాల్లో అవగాహన కల్పించాలని, వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. సమావేశంలో మెడికల్ ఆఫీసర్ రేవతి, మున్సిపల్ మేనేజర్ అంజన్ కుమార్, టీఎంసీఆర్ అనుష, ఆశవర్కర్లు, మెప్మా ఆర్పీలు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్

సమావేశానికి హాజరైన అధికారులు, సిబ్బంది

ప్రజలు జాగ్రత్తలు పాటించాలి

కొత్తూరు : వర్షాకాలం వచ్చిన నేపథ్యంలో సీజనల్ వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలని కొత్తూరు మున్సిపల్ కమిషనర్ బాలాజీ సూచించారు. కొత్తూరు మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్, వైద్య శాఖ సిబ్బందితో మంగళవారం సమీక్షా సమావేశంలో నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్తో పాటు మండల వైద్యాధికారి హరికిషన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రై డేను పాటించాలన్నారు. కార్యక్రమంలో ఉదయ్కిరణ్, మున్సిపల్ వార్డు అధికారులు, ఏఎన్ఎంలు, శానిటేషన్ సిబ్బంది, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

కొత్తూరు : సమీక్షలో మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ బాలాజీ, వైద్యాధికారి హరికిషన్

నేడు డయల్ యువర్ డీఎం

షాద్నగర్టౌన్, జూలై 9: షాద్నగర్ ఆర్టీసీ డిపోలో బుధవారం ఉదయం 11 నుంచి 12గంటల వరకు డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు డీఎం ఉష మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్టీసీ ద్వారా ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మెరుగైన సేవలు అందించడం కోసం ప్రతి నెలా ఈ డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఎలాంటి సమస్యలు ఉన్నా డయల్ యువర్ డీఎం ద్వారా 9959226287 ఫిర్యాదు చేయాలన్నారు.

నేడు వన మహోత్సవం

ఇబ్రహీంపట్నం, జులై 9 : ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలోని గోశాల రోడ్డులో వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్పర్సన్ కప్పరి స్రవంతి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, యువకులు, స్వచ్ఛంద సంస్థ సభ్యులు అధిక సంఖ్యలో హాజరు కావాలని ఆమె కోరారు.

బీఆర్ఎస్వీ నాయకుడు సాయికుమార్ను ఓదార్చున్న ప్రశాంత్రెడ్డి, తదితరులు

క్రాంతికుమార్ మృతి బాధాకరం

ఇబ్రహీంపట్నంరూరల్, జూలై 9 : బీఆర్ఎస్వీ నాయకుడు వల్లవోజు సాయికుమార్ సోదరుడు క్రాంతికుమార్ మృతి అత్యంత బాధాకరమని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్రెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని ఖానాపూర్ గ్రామానికి చెందిన క్రాంతికుమార్ కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం రాత్రి ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న రాష్ట్ర నాయకుడు ప్రశాంత్రెడ్డితో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు క్రాంతికుమార్ మృతదేహానికి మంగళవారం నివాళులర్పించి కుటుంబసభ్యులను ఓదార్చారు.

రోడ్డుకు మరమ్మతులు

చేవెళ్ల రూరల్, 9 జూలై : చేవెళ్ల మండల పరిధి రావులపల్లి నుంచి ఎలుకల గూడెం వెళ్లే రోడ్డుకు మాజీ సర్పంచ్ రామచంద్రయ్య గౌడ్ సొంత నిధులు వెచ్చించి మంగళవారం వాగులో కల్వర్టు నిర్మాణం చేపట్టి మట్టి రోడ్డును వేయించారు. రావులపల్లి నుంచి ముడిమ్యాల్ గ్రామానికి వెళ్లే ప్రధాన రోడ్డు గుంతలయమంగా తయారవ్వడంతో రోడ్డుకు మరమ్మతులు చేయించారు. వీరి వెంట ముడిమ్యాల్ పీఏసీఎస్ డైరెక్టర్ నరేందర్, మాజీ ఉప సర్పంచ్ పి.నాగిరెడ్డి, మాజీ వార్డు సభ్యులు సత్యనారాయణ, కుమార్, పి.హనుమంత్ రెడ్డి, జైపాల్రెడ్డి ఉన్నారు.

మురుగు కంపు..

పెద్దఅంబర్పేట, జూలై 9: మున్సిపాలిటీ పరిధి తట్టిఅన్నారం వైఎస్సార్నగర్ కాలనీ ప్రధాన రహదారిపై నెలలుగా మురుగు పారుతున్నది. నిత్యం వేల వాహనాలు వెళ్లే రహదారిపై మురుగు పారుతూ కంపు కొడుతున్నది. చాలాకాలంగా ఇదే సమస్య వెంటాడుతున్నా.. మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. గ్రామంతోపాటు దాదాపు 11 కాలనీలకు ఔట్లెట్ లేదు. దీంతో వైఎస్సాఆర్ కాలనీతోపాటు పలు కాలనీల్లో సీవరేజ్ పైపులను డ్రైనేజీ పైపుల్లోకి కలపడంతో మురుగు పొంగి వస్తున్నదని పేర్కొంటున్నారు. సమస్యను వెంటనే పరిష్కరించాలని కాలనీవాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలి

షాబాద్, జూలై 9: గ్రామీణ ప్రాంతాల యువకులు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని షాబాద్ సీఐ కాంతారెడ్డి అన్నారు. మంగళవారం షాబాద్ మండల కేంద్రంలోని జై భీమ్ కాలనీలో యువతకు సీఐ వాలీబాల్ కిట్టును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడలు శారీర దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసానికి ఉపయోగపడుతాయని చెప్పారు. కార్యక్రమంలో ఎస్ఐలు మహేశ్వర్రెడ్డి, నవీన్రెడ్డి, యువకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

షాపింగ్ కాంప్లెక్స్‌ను ప్రారంభించాలి

కడ్తాల్, జూలై 9: మండల కేంద్రంలోని పాలశీతలీకరణ కేంద్రం ఆవరణలో నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్‌ను వెంటనే ప్రారంభించాలని కోరుతూ నాయకులు, చిరు వ్యాపారులు మంగళవారం పాలశీతలీకరణ కేంద్రం మేనేజర్ రాధికకు కడ్తాల్ మాజీ సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందజేశారు. వీరితో పాటు మాజీ ఉప సర్పంచ్ రామకృష్ణ, నాయకులు నర్సింహ, లాయక్అలీ, రామచంద్రయ్య, నరేశ్యాదవ్, బుచ్చయ్య, కృష్ణయ్య, మహేశ్, కృష్ణ, సాయిలు, అంజి, సురేశ్, నర్సింహ, రాములు, పుల్లయ్య పాల్గొన్నారు.

మేనేజర్ రాధికకు వినతిపత్రం అందజేస్తున్న మాజీ సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి, నాయకులు, చిరు వ్యాపారులు

హామీలను వెంటనే అమలు చేయాలి

తహసీల్దార్ కార్యాలయంలో అధికారులకు వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

చేవెళ్లటౌన్, జూలై 9: కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ప్రకటించిన హామీలను వెంటనే అమలు చేయాలని బీజేపీ కిసాన్ మోర్చా అధ్యక్షుడు ఉమాశంకర్రెడ్డి అన్నారు. మంగళవారం చేవెళ్ల మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో అధికారులకు బీజేపీ నాయకులు వినతిపత్రం అందజేశారు. రైతులు, కౌలురైతులకు ఇచ్చిన రైతు బంధు, తదితర వాటిని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. వీరితో పాటు ఆ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

న్యాయవాది అరెస్టు అప్రజాస్వామికం

ఆమనగల్లు, జూలై 9: భద్రాది కొత్తగూడెం జిల్లా భద్రాచలం పట్టణానికి చెందిన న్యాయవాది ఏవీ కృష్ణప్రసాద్ విషయంలో పోలీసులు వ్యవహరించిన తీరు అప్రజాస్వామికమని ఆమనగల్లు బార్ అసోసియేషన్ న్యాయవాదులు ఖండించారు. మంగళవారం ఆమనగల్లు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన తెలిపి కోర్టు విధులను బహిష్కరించారు. నిరసన కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, జాయింట్ సెక్రటరీ రామకృష్ణ, ట్రెజరర్ మధు, లైబ్రేరియన్ శేఖర్ న్యాయవాదులు మల్లేశ్, జగన్గౌడ్, గణేశ్, శేఖర్, సత్యనారాయణ, శ్రీనివాసులు, ఆంజనేయులు, సర్దార్ పాల్గొన్నారు.

మత్స్య సహకార సమాఖ్య సంస్థ చైర్మన్‌కు

శుభాకాంక్షల వెల్లువ

కడ్తాల్, జూలై 9: రాష్ట్ర మత్స్య సహకార సమాఖ్య సంస్థ నూతన చైర్మన్గా నియమితులైన మెట్టు సాయికుమార్కు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. మంగళవారం హైదరాబాద్లోని ఆయన నివాసంలో మండల పరిధిలోని చల్లంపల్లి గ్రామానికి చెందిన గౌడ సంక్షేమ సంఘం జిల్లా నాయకుడు ప్రవీణ్గౌడ్, ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

మండల పరిధిలోని హిమాయత్నగర్ చౌరస్తాలో ఉన్న స్వామినారాయణ గురుకుల పాఠశాలలో స్వీయ పార్లమెంటు ఎన్నికలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిర్పూర్ కాగజ్నగర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్బాబు హాజరై మాట్లాడారు. విద్యార్థులకు విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలు ఉండాలని సూచించారు. అనంతరం ఎన్నికల్లో గెలుపొందిన విద్యార్థి నాయకులకు నియామక పత్రాలను అందించారు.

- మొయినాబాద్, జూలై 9

వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఆమనగల్లు పుర పాలక సంఘం పరిధిలో మాడ్గుల రోడ్డులో ఆమనగల్లు మున్సిపల్ చైర్మన్ రాంపాల్ నాయక్, వైస్ చైర్మన్ దుర్గయ్య, కమిషనర్ వసంత, కౌన్సిలర్లు చెన్నకేశవులు, లక్ష్మణ్, కృష్ణ పాల్గొని మొక్కలు నాటారు.

- ఆమనగల్లు, జూలై 9

అక్రమ బ్లాస్టింగ్‌లను నిలిపివేయాలి

అబ్దుల్లాపూర్మెట్, జూలై 9 : పీర్లగూడెం గ్రామంలో అక్రమంగా చేపడుతున్న బ్లాస్టింగ్లను నిలిపివేయాలని కోరుతూ మండల తహసీల్దార్ రవీందర్దత్తు, సీఐ అంజిరెడ్డికి గ్రామానికి చెందిన బాటసింగారం రైతు సేవా సహకార సంఘం డైరక్టర్ పగిళ్ల బాల్రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీర్లగూడెంలో కొంత మంది వెంచర్లు ఏర్పాటు చేస్తూ భూమిని చదును చేసే క్రమంలో గుట్టలకు అనుమతికి మించి విపరీతంగా బ్లాస్టింగ్లు చేస్తున్నారని తెలిపారు. ఈ విషయం బ్లాస్టింగ్ నిర్వాహకులకు పలుమార్లు చెప్పినా పట్టించుకోవడంలేదని వాపోయారు. అధికారులు వెంటనే స్పందించి బ్లాస్టింగ్ జరుగకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో గ్రామస్తులు వి జనార్దన్రెడ్డి, ఐలయ్య, విష్ణు, రైతులు ఉన్నారు.

పంట రుణాలను మాఫీ చేయాలి

భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి నర్సింహారెడ్డి

మొయినాబాద్, జూలై 9 : కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో జాప్యం చేస్తున్నదని, వాటిని వెంటనే అమలు పరచాలని భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి నర్సింహారెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చాలని కోరుతూ మంగళవారం రెవెన్యూ అధికారులకు కిసాన్ మోర్చా నాయకులు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఒక్క రైతుకు రైతుభరోసా ఇవ్వలేదని చెప్పారు. మెనిఫెస్టోలో పెట్టిన కమిటీలు అభిప్రాయాల పేరుతో కాలయాపన చేయడం విడ్డూరంగా ఉందన్నారు. వ్యవసాయ రుణాలను వెంటనే మాఫీ చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి రోజులు గడుస్తున్నా రైతులను పట్టించుకోవడంలేదని ఆరోపించారు. వ్యవసాయ కూలీలకు ఏడాదికి రూ.12 వేలు ఇస్తామని హామీ ఇచ్చిందని, వీటిని తుంగలో తొక్కిందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు, వాగ్దానాలను అమలు చేయకపోతే కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు ప్రభాకర్రెడ్డి, బీజేపీ జిల్లా నాయకులు శ్రీనివాస్గౌడ్, ప్రభాకర్రెడ్డి, భిక్షపతి, బీజేపీ మండల నాయకులు మాధవరెడ్డి, రాజశేఖర్రెడ్డి, బసవరాజ్, సంజీవరెడ్డి, జి. మల్లారెడ్డి, శ్రీనివాస్రెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షుడు శ్రీకాంత్, నాయకులు చంద్రశేఖర్రెడ్డి, వినయ్రెడ్డి, శ్రీనివాస్రెడ్డి, శేఖర్యాదవ్, జైపాల్రెడ్డి, మేన్రెడ్డి, సంజీవరెడ్డి, మధుయాదవ్, మధుసూదన్గౌడ్, శ్రీనాథ్యాదవ్, సుధీర్యాదవ్, విజయ్రెడ్డి పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

అబ్దుల్లాపూర్మెట్, జూలై 9 : మండలంలోని గుంతపల్లిలోని అవంతి ఇంజినీరింగ్ కళాశాలలో సంప్రదాయ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి ఆట పాటలతో వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో కళాశాల డైరక్టర్ జయప్రద, కళాశాలల ఇన్చార్జి బోసుబాబు, ప్రిన్సిపాల్స్ రామచంద్రారెడ్డి, వెంకటరెడ్డి, బాలాజీ, అజ్మీర్హుస్సేన్, పీఆర్వో శ్రీనివాస్నాయుడు, అధ్యాపకులు, విద్యార్థులు ఉన్నారు.

ఆర్థిక సాయం అందజేత

కడ్తాల్ (తలకొండపల్లి), జూలై 9: తలకొండపల్లి మండల పరిధిలోని చౌదర్పల్లి గ్రామానికి చెందిన మల్గాని మల్లేశ్గౌడ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించాడు. భర్త చనిపోవడంతో భార్య మంజులకు కుటుంబ పోషణతోపాటు పిల్లలను చదివించడానికి ఆర్థికంగా భారం కావడంతో మంగళవారం విద్యార్థుల చదువు కోసం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వెంకటేశ్ రూ.10 వేలు చెక్కును అందజేశారు. ఆయన వెంట రామస్వామి, శేఖర్యాదవ్, అశోక్గౌడ్, మల్లేశ్ ఉన్నారు.

విద్యార్థులకు చెక్కును అందజేస్తున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు

కడ్తాల్ మండల పరిధిలో..

కడ్తాల్ : మండల పరిధిలోని పలు గ్రామాల్లో స్థానిక నాయకులతో కలిసి రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్, మాజీ జడ్పీటీసీ దశరథ్నాయక్ మంగళవారం పర్యటించారు. ఇటీవల చరికొండ గ్రామంలో మృతి చెందిన కొత్తపల్లి జంగమ్మ, చిందం గుండాలు, కడ్తాల్ గ్రామ పంచాయతీ పరిధిలోని గుర్లకుంట తండాలో వి.రాజూనాయక్, వెలుగురాళ్ల తండాలో విస్లావత్ దర్జీ, పెద్దవేములోని బావి తండాలో రమావత్ హీమ్లా నాయక్, పల్లెచెల్కతండాలో విస్లావత్ మంగ్యా మరణించారు. బాధిత కుటుంబాలను ఆయన పరామర్శించి ట్రస్టు తరుపున ఐదు వేల చొప్పున రూ.30 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఆయనతో పాటు మాజీ సర్పంచ్లు నర్సింహాగౌడ్, భూనాథ్ నాయక్, నాయకులు జంగయ్య, రమేశ్, దర్గయ్య, కృష్ణయ్య, భూపాల్, చెన్నయ్య, బీచ్చా, మధు, బీమ్లా, రవి, అంజయ్య, ముత్యాలు, శ్రీను, రవి, మోహన్, మునేశ్, బాబులాల్, గోపాల్ పాల్గొన్నారు.

కడ్తాల్: పల్లెచెల్క తండాలో బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న ట్రస్ట్ చైర్మన్, మాజీ జడ్పీటీసీ దశరథ్నాయక్

సమస్యల పరిష్కారానికి పోరాడుతాం

ఘనంగా ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవం
జెండా ఎగురవేసిన సంఘ నాయకులు

ఇబ్రహీంపట్నం, జూలై 9 : విద్యార్థులెదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఏబీవీపీ ఎప్పుడు ముందుండి పోరాడుతుందని ఏబీవీపీ భాగ్ కన్వీనర్ సూర్యప్రకాశ్ అన్నారు. మంగళవారం ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇబ్రహీంపట్నం అంబేద్కర్ చౌరస్తాలో ఏబీవీపీ జెండా ఎగురవేశారు. అనంతరం పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు సంజీవరెడ్డి, జగదీశ్, మహేందర్, అశ్వంత్, అజయ్, ఆదితత్య, శశిదర్, సాయి, సందీప్, తదితరులున్నారు.

కడ్తాల్ : ఏబీవీపీ మండల శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రధాన చౌరస్తాలో ఏబీవీపీ నాయకుడు మురళీ స్థానిక నాయకులతో కలిసి ఏబీవీపీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు మహేశ్, భగీరథ్, దశరథ్, వంశీ, నందీశ్వర్, సిద్ధార్థ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

చేవెళ్లటౌన్ : అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ చేవెళ్ల శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవంతో పాటు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సమతి సభ్యులు శిరీష హాజరయ్యారు. ఆమెతో పాటు చేవెళ్ల నగర కార్యదర్శి మహిపాల్, రాఘవేందర్, ప్రదీప్, ప్రేమ్, కిశోర్, శివ, హరికృష్ణ, అనిల్, విష్ణు ఉన్నారు.

షాద్నగర్టౌన్ : ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం షాద్నగర్ పట్టణంలో నిర్వహించిన ర్యాలీలో ఏబీవీపీ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యుడు శ్రీరామ్ పాల్గొని ఏబీవీపీ జెండాను ఆవిష్కరించారు.

షాబాద్లో విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహిస్తున్న ఏబీవీపీ నాయకులు

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏబీవీపీ అతిపెద్ద విద్యార్థి సంఘం ఏబీవీపీ అని, విద్యార్థుల సమస్యల పరిష్కరం కోసం ఏబీవీపీ నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు సందీప్, నవీన్, అజయ్, మహేందర్, ప్రశాంత్, ప్రకాశ్, మనోజ్, మహేశ్, శివ, విద్యార్థులు పాల్గొన్నారు.

కొత్తూరులో జరిగిన ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవంలో పాల్గొన్న నరేశ్చారి

మాడ్గుల : ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని మంగళవారం మండలి కూడలిలో సంఘం నాయకులు మరియు విద్యార్థులు కలసి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఏబీవీపీ మండల కన్వీనర్ దండు కార్తీక్గౌడ్, సంఘం నాయకులు గౌని చంద్రశేఖర్ గౌడ్, పవన్గౌడ్, ఉదయ్కిరణ్, మణికంఠ పాల్గొన్నారు.

కొత్తూరులో

కొత్తూరు : ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని కొత్తూరులో మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో ఏబీవీపీ మండల కన్వీనర్ నరేశ్చారి, ఏబీవీపీ మండల కో కన్వీనర్ శివకుమార్చారి, శేఖర్గౌడ్, హర్షయాదవ్, తేజ, కిరణ్, ప్రణయ్, నిఖిల్ సుదర్శన్, నీలకంఠ పాల్గొన్నారు.

షాబాద్లో

షాబాద్ : అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ షాబాద్ శాఖ ఆధ్వర్యంలో ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవం, జాతీయ విద్యార్థి దినోత్సవాలను మంగళవారం షాబాద్ పీఆర్ఆర్ స్టేడియంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం విద్యార్థులతో కలిసి ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు శ్రీకాంత్, ప్రవీణ్, సంగమేశ్వర్ పాల్గొన్నారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ

కడ్తాల్, జూలై 9: తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ జరిగిన ఘటన సోమవారం రాత్రి కడ్తాల్ పోలీస్స్టేషన్ పరిధిలో జరిగింది. చోరీ ఘటనపై స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మండల కేంద్రానికి చెందిన ఇల్లెందుల వనిత రెండు రోజుల క్రితం బంధువులతో కలిసి దైవ దర్శనానికి తిరుపతి పుణ్యక్షేత్రానికి వెళ్లింది. ఇదిలా ఉండగా మంగళవారం ఉదయం వనిత ఇంటి తాళాలు పగులగొట్టి ఉండగా, ఇంట్లో బీరువా తలుపులు తెరిచి ఉండటం చూసిన స్థానికులు వనితతోపాటు పోలీసులకు సమాచారం అందించారు. సీఐ శివప్రసాద్, ఎస్ఐ వరప్రసాద్ పోలీస్ సిబ్బందితో కలిసి చోరీ జరిగిన ఇంటిని పరిశీలించారు. ఇంట్లో గదులు, తెరిచి ఉన్న బీరువాను చూసిన పోలీసులు వెంటనే వనితను ఫోన్లో సంప్రదించారు. బీరువాలో నాలుగు తులాల బంగారం, కొంత నగదు ఉన్నట్లు ఆమె తెలిపింది. వెంటనే పోలీసులు శంషాబాద్ నుంచి క్లూస్ టీంని రప్పించగా, ఇంటిని పరిశీలించి వేలి ముద్రలు సేకరించారు. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.